క్లుప్తంగా

శ్రీనివాస నగర్‌లో లక్ష తులసి దళార్చన



వినుకొండ టౌన్: లక్ష తులసి దళాలతో అర్చన కార్యక్రమాన్ని పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 108 మంది బ్రాహ్మణులచే, 700 కేజీల తులసి దళాలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామి, అమ్మవార్లకు లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, కమిటీ సభ్యులు పాల్గొని, భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

70 మంది ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం



నరసరావుపేట: రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం డిపో ఆవరణలోని మెడికల్ డిస్పెన్సరీలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 70 మంది ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని సత్తెనపల్లి డిపో మేనేజర్ జీవీవీ కుమార్ ప్రారంభించగా ఏరియా హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ కేఎస్ దయానిధి, డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారెడ్డి పర్యవేక్షించారు. శిబిరం విజయవంతానికి సహకరించిన ఆర్టీసీ, మెడికల్ అధికారులు, ఏరియా హాస్పిటల్, డిస్పెన్సరీ స్టాఫ్, ఆర్టీసీ ఉద్యోగులకు డాక్టర్ నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు.

కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన

శావల్యాపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్ వైద్యాధికారి బండ్ల అజిత బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించటం ద్వారా వ్యాధి నియంత్రణ చేయవచ్చునన్నారు. శరీరంపై రాగి గోధుమ రంగు స్పర్శ లేని మచ్చలు కల్గియుండటంతో పాటు కాళ్లకు వేసుకున్న చెప్పులు జారిపోవటం, అరచేతిలు, అరకాళ్లు స్పర్శ లేకపోవటం తదితర లక్షణాలు ఉన్నవారందరు తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఉచితంగా వైద్యసేవలు అందించి చికిత్స అందజేస్తామన్నారు. ఈ సదస్సులో సర్పంచ్ రావూరి వెంకయమ్మ, డీపీయం చుట్టా శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావు, సూపర్‌వైజరు అరవపల్లి సూర్యకుమార్, ఆరోగ్య కార్యకర్త ఇంకోల్లు నాగలక్ష్మి ఉపాధ్యాయులు బీవీ నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

అగ్నికి ఆహుతైన మద్యం బాటిళ్ల లెక్కింపు



నాదెండ్ల: పల్నాడు జిల్లా, సాతులూరులోని ప్రభుత్వ మద్యం దుకాణంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో సుమారు రూ.73 లక్షల విలువైన మద్యం సీసాలు అగ్నికి ఆహుతైన విషయం విదితమే. బుధవారం ఎక్సైజ్‌శాఖ సీఐ ఎం.బాషా, ఎస్సైలు పూర్ణచంద్రరావు, కాలేషావలి, సిబ్బంది శ్రీనివాసరావు, నసీమాతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అగ్నికి ఆహుతైన మద్యం బాటిళ్లను లెక్కించారు. షాపులో వాస్తవంగా ఉన్న మద్యం సీసాలను తేల్చేందుకు లెక్కింపు చేసినట్లు సీఐ బాషా తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

వివక్షకు తావులేకుండా ప్రభుత్వ పథకాలు

- కులం, మతం, ప్రాంతం, పార్టీ ఊసు లేకుండా అమలు
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: ప్రజలకు మేలు చేసే విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని 23 వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో కులం, మతం, ప్రాంతం, పార్టీ వంటి విభేదాలు ఏవీ లేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. ఏ పార్టీ వారైనా సరే ఎలాంటి వివక్ష లేకుండా సమానంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజునుంచే టీడీపీ కార్యకర్తలకు మాత్రమే పనిచేయాలని అప్పట్లో చంద్రబాబు నాయుడు బాహాటంగానే ప్రకటించారని గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా తమ నాయకుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుంచే ప్రభుత్వానికి ప్రజలంతా సమానమని, పార్టీ విభేదాలు చూడకుండా అందరికీ న్యాయం చేయాలని చెబుతూ ఆదర్శవంతమైన రాజకీయాలకు తెరతీశారని చెప్పారు. వృద్ధులకు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికీ వలంటీర్లు వచ్చి ఫించన్లు అందజేస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు.

నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం ద్వారా నేరుగా ఆర్థిక లబ్ధిని ప్రజలు పొందేలా జగనన్న చూస్తు న్నారని చెప్పారు. ఎవరి బ్యాంకు ఖాతాలకు ఏ సంక్షేమ పథకం కింద ఎంత మొత్తం అందుతున్నదో చెప్పడానికే తాము ఇప్పుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు కందుల శ్రీకాంత్, మేకపోతుల శివ, మేకపోతుల శ్రీరామ్, శివమ్మ, మేకపోతుల వీరాంజి, శ్రీరామ్ చలపతి, జల్లెడ ప్రసాద్, దాసరి ఈశ్వరరావు, మేకపోతుల అశోక్, మామిడి సత్యనారాయణ పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదా
- గణపవరంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదా

నాదెండ్ల: పదో తరగతి పరీక్షల్లో హాజరయ్యే విద్యార్థులు పోటీతత్వం కలిగి ఏకాగ్రతతో పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా చెప్పారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు ఫౌండేషన్ తరఫున బుధవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయిలో జరిగిన చెకుముకి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పి.నాగయశ్వంత్, వి.కార్తిక్‌రెడ్డి, సీహెచ్ సాత్విక్‌లను అభినందించారు. ఒక్కొక్కరికీ రూ.2వేలు నగదును ప్రోత్సాహకంగా అందించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడిచిన మూడేళ్లుగా నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఎంతగానో అభివృద్ధి చేశారని, జగనన్న అమ్మఒడి, విద్యా దీవెన, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, ట్యాబుల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేశాయన్నారు.

విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత జీవితాన్ని సాధించాలన్నారు. అనంతరం హెచ్ఎం సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తున్న జాన్‌సైదా సేవలు ఎనలేనివని అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, షేక్ కరిముల్లా, బీవీ రెడ్డి, శ్రీకాంత్, శేషిరెడ్డి, కొసన చిట్టిబాబు, కారసాల విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ పోటీలలో పేట విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో మాస్టర్లు

చిలకలూరిపేటటౌన్: న్యూషావోలిన్ కుంగ్‌ఫూ అకాడమి విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం సీఆర్ క్లబ్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ బత్తల విక్రమ్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ అవసరమని, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని వివరించారు. గత నెల 29 తేదీ తెలంగాణా రాష్ట్రం షాపూర్‌నగర్‌లో చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో తమ అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాల్లో 15 బంగారు పతకాలు, 10 సిల్వర్ పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో మాస్టర్లు ఎస్‌కె దరియావలి, యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొత్రపాటి రాంబాబు, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

చిలకలూరిపేటటౌన్: విద్యార్థులు క్రీడల్లో రాణించటం అభినందనీయమని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం ఎస్.అరుణకుమారి చెప్పారు. జనవరి 29వ తేదీ బాపట్ల జిల్లా చీరాలలోని పేరిరా హైస్కూల్‌లో అండర్–17 బాలబాలికల రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తమ స్కూల్ బాలురు ఉమ్మడి గుంటూరు జిల్లా తరుపున ఆడి మొదటి స్థానం సాధించారని చెప్పారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ధనలక్ష్మి, పీడీలు పి.రవికుమార్, ఎస్.సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

బొల్లాపల్లి: సుంకం చెల్లించని మద్యం విక్రయిస్తుండగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్న సంఘటన మండలంలోని ఘాటితండాలో జరిగింది. ఈపూరు ఎస్ఈబీ అధికారి వి.సైమన్ తెలిపిన వివరాలు... మండలంలోని ఘాటితండాకు చెందిన మూడావత్ బాలకృష్ణ నాయక్ కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని సుమారు రూ.20 వేలు విలువ చేసే 472 (90 ఎమ్స్) బాటిళ్లను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు. పల్నాడు జిల్లా ఎస్ఈబీ, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్ ఆదేశానుసారం ఈ దాడులు నిర్వహించామన్నారు.

నాటు సారా స్వాధీనం

నరసరావుపేట టౌన్: అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్ర బాబు బుధవారం తెలిపారు. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని రావిపాడు గ్రామం వద్ద తనిఖీలు చేపట్టామన్నారు. ఆ సమయంలో ద్విచక్రవాహనంపై సారా క్యాన్ తరలిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించామన్నారు. పోలీసుల రాకను గమనించిన నిందితుడు ఇరవై లీటర్ల సారా, ద్విచక్రవాహనాన్ని వదిలిపెట్టి పరారీ అయ్యాడన్నారు. నిందితుడు పమిడిపాడు గ్రామానికి చెందిన బండ్ల హరికృష్ణగా గుర్తించామన్నారు.

వివాదాస్పద స్థల పరిశీలన

నాదెండ్ల: న్యాయస్థానం పరిధిలో ఉన్న వివాదాస్పద స్థలాన్ని బుధవారం మండల స్థాయి అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, మండల సర్వేయర్ అబ్బూరి శ్రీనివాసరావు, వీఆర్వోలు సాంబశివరావు, వీరయ్య, పంచాయతీ కార్యదర్శి అర్వపల్లి శేఖర్‌లు స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. 2013లో గ్రామానికి చెందిన దేనువుకొండ కోటిలింగరాజు, అతని సోదరుడైన ఏడుకొండలుకు వాళ్ల పెదనాన్న రాఘవరాజుకు 5 సెంట్లు స్థలం గ్రామంలో ఉంది. ఈ స్థలంలో తమకు సగం వాటా వస్తుందని 2013లో ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు పవన్, అశోక్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

వినుకొండ(నూజెండ్ల): పేకాట ఆడుతున్న 9మందిని అరెస్ట్ చేసినట్లు ఐనవోలు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. నూజెండ్ల గ్రామం సమీపంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడులు చేసి 9 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4.52 లక్షలను, 5 మోటారు సైకిల్‌లను, 7 సెల్ ఫోన్లను, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ వివరించారు.

గుమస్తాపై యజమాని దాడి

నరసరావుపేట టౌన్: గుమస్తాపై కిరాణా షాపు యజమాని అతని కుమారులు దాడికి పాల్పడిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. రైల్వే స్టేషన్ రోడ్డులోని విజయ ఆదిత్య కిరాణ దుకాణంలో దుర్గాప్రసాద్ పనిచేస్తున్నాడు. స్వల్పవివాదం నేపథ్యంలో దుకాణ యజమాని లక్ష్మీనారాయణతో పాటు అతని కుమారులు కామేష్‌రావు, దినేష్‌కుమార్ ముగ్గురు కలిసి దుర్గాప్రసాద్‌పై కాటా తూకం రాయితో దాడికి పాల్పడ్డారు. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని స్థానికులు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి

యడ్లపాడు: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారులు విధిగా తమ జాబ్‌కార్డులకు అధార్‌నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని పథకం ఎంపీడీవో వైహనుమారెడ్డి తెలిపారు. వారంరోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి నాటికి కూలీల సంఖ్య ఇప్పటి నుంచే వారిని చైతన్యం చేయాలన్నారు. అయితే కేవలం జాబ్‌కార్డులు కలిగి ఉండటమే కాదని, వాటికి ఆధార్‌ను అనుసంధానం చేసిన వారికే పనులు కల్పించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా ఉపాధిహామీ పథకం నరేగా సాఫ్ట్‌వేర్‌లో వచ్చిన మార్పుల కారణంగా వీటిలో ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి అయిందన్నారు. కాబట్టి మండలంలో పరిధిలోని 12 గ్రామ సచివాలయ పరిధిలో 26,500 మంది వేతనదారులు జాబ్‌కార్డులు కలిగి ఉన్నారన్నారు. వారందరూ త్వరితగతిన ఈ జాబ్‌కార్డులకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 13,700 మంది తమ జాబ్‌కార్డులకు ఆధార్‌ను అనుసంధానించుకున్నారని మిగిలిన వారిని వారం రోజుల్లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో డి.విజయకుమారి, టీఏ మాధవీ, సతీష్, 18 గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంటు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు చెక్కులు పంపిణీ



చెక్కులు స్వీకరించిన వారితో జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట: జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదం, అనారోగ్యం కారణాలతో మృతిచెందిన రెండు పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబాలకు చేయూత పథకం ద్వారా ఒక్కొక్కరికీ రూ.లక్ష నగదు చెక్కులను జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి. బిందుమాధవ్ అందజేశారు. కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దేవరకొండ శ్రీకాంత్ బాపట్ల జిల్లా ఈపూరు పాలెం వద్ద గతేడాది నవంబరు 28న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అలాగే నరసరావుపేట టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో గంగవరపు ప్రశాంత్‌కుమార్ మృతిచెందాడు. వీరి భార్యలు అయిన దేవరకొండ సత్యవతి, జొన్న కూటి ఝాన్సీలు బుధవారం పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ చేతులమీదుగా చెక్కులను స్వీకరించారు. పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయం ఏవో ఏవీడీ రామారావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు



నాడు–నేడు పనులను పరిశీలిస్తున్న డాక్టర్ బుచ్చిబాబు, మాజీ చైర్మన్, డైరెక్టర్లు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు వినుకొండ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బుచ్చిబాబు ధనవాదాలు తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం నాడు–నేడులో నిర్మాణమవుతున్న క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్, అల్ట్రాసౌండ్, డాక్టర్ రూమ్స్‌లను పరిశీలించారు. వంద పడకల వైద్యశాలగా మారడం వల్ల చుట్టు పక్కల ప్రజలకు మరింత వైద్య సేవలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్, ఏజీపీ, సీనియర్ న్యాయవాది ఎం.ఎస్.ప్రసాద్, వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు, వైద్యశాల డైరెక్టర్ ఆర్.సామ్రాజ్యం, డైరెక్టర్లు కొత్తమాసు శివ, కౌన్సిలర్ గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న గురవాయపాలెం ప్రభ



గురవాయపాలెంలో ప్రభ నిర్మాణానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్: మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్లకు మండలంలోని గురవాయపాలెం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ విద్యుత్ ప్రభ తరలివెళ్లనుంది. గ్రామంలో బుధవారం ప్రభ నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. దాదాపు 110 అడుగుల భారీ విద్యుత్ ప్రభను రూ.30 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు తన్నీరు రామాంజనేయులు తెలిపారు. ఈనెల 14వ తేదీన ప్రభను నిలబెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు 16 లేదా 17 తేదీల్లో కొండకు తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గర్నెపూడి నాగయ్య, జాగర్లమూడి వసంతరావు, గర్నెపూడి పేరయ్య, వేముల వెంకట్రావు, వేములు ఆంజనేయులు, కోదాడ కోటేశ్వరరావు, మాణిక్యరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో పర్యటించిన టుబాకో బోర్డు డైరెక్టర్

బర్లీ పొగాకు సాగు పరిశీలన



యంత్ర పరికరాల గురించి అడిగి తెలుసుకుంటున్న అశ్విని నాయుడు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం వద్ద పొగాకు క్షేత్రాన్ని గుంటూరు టుబాకో బోర్డు డైరెక్టర్ అశ్విని నాయుడు, జీపీఐ కంపెనీ ప్రతినిధులు సంయుక్తంగా పరిశీంచారు. బర్లీ పొగాకు సాగు చేయు ప్రాంతాన్ని సందర్శించి జీపీఐ కంపెనీ వారు చేపట్టిన ఐపీఎస్ సిస్టమ్ గురించి, చేపట్టిన యాంత్రీకరణ అభివృద్ధి, సాగు పద్ధతుల గురించి ఆమె వివరాలు అడిగితెలుసుకున్నారు. జీపీఐ రైతులు పాటిస్తున్న సుస్థిరమైన పొగాకు సాగు పద్ధతులను ప్రశంసించారు. ఈ సందర్భంగా జీపీఐ వైస్ ప్రెసిడెంట్ జితేంద్రకుమార్ మాట్లాడుతూ జీపీఐ కంపెనీ అన్ని విధాలుగా రైతులకు మేలైన పంట సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తూ పంట అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే జీపీఐ జనరల్ మేనేజర్ ఎం.ప్రభాకరరావు మాట్లాడుతూ అశ్విని నాయుడు జీపీఐ కంపెనీ రైతుల పొలాలు సందర్శించడం అభినందనీయమని, రైతులకు మంచి రేట్లు అందించి వారి సాగు లాభదాయకంగా ఉండేలా చూసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో జీపీఐ మేనేజర్ పునీత్, వీరారెడ్డి, కోటేశ్వరరావు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలలు సందర్శించిన ఎంఈవో

శావల్యాపురం: మండలంలోని తుమ్మలకుంట, పోట్లూరు, ఇర్లపాడు గ్రామాల్లోని ఎంపీపీ పాఠశాలలను ఎంఈవో మద్దికుంట సాంబశివరావు బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల శాతం పెంపుదలకు కృషి చేయాలన్నారు.

అయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం పోట్లూరు ప్రధాన ఎంపీపీ పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు వంటకాలు రుచిని స్వయంగా పరిశీలించారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు గీతారాణి, చింతల నాగేశ్వరరావు, మనోరమ, ఉపాధ్యాయులు రాజా రమేష్ తదితరులు ఉన్నారు.

తొలి రోజు 82 శాతం పింఛన్ అందజేత

చిలకలూరిపేటటౌన్: ప్రతి నెలా ఒకటో తేదీ అందజేసే వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేశారు. మండల పరిధిలో మొదటి రోజు 82.92 శాతం, పట్టణ పరిధిలో 68 శాతం పింఛన్ అందించారు. మిగిలిన వారికి తదుపరి రోజుల్లో పింఛన్ చేయనున్నట్లు చెప్పారు.

70 శాతం పింఛన్ల పంపిణీ

నాదెండ్ల: మండలంలో వైఎస్సార్ పెన్షన్ కానుక – సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ బుధవారం తొలిరోజు 70 శాతం పూర్తయింది. మండల పరిధిలో 9383 మంది లబ్ధిదారులకు గాను రూ.2,58,58,500లు పింఛను పంపిణీ చేయాల్సి ఉంది. తొలిరోజు 70 శాతం పంపిణీ చేశారు. తెల్లవారుజామున వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను పంపిణీ చేశారు.

బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలి

నరసరావుపేట: తన భర్త మృతికి కారకులైన కెనరా బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని అమరా ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ అమరా వెంకటేశ్వరరావు భార్య సుధారాణి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాదును కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో ఆర్యవైశ్య నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. అమరా వెంకటేశ్వరరావు పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. బ్యాంకు అధికారులు ఒత్తిడి వలనే తన భర్త మానసిక వేదనకు గురై మృతిచెందాడని ఆమె పేర్కొన్నారు. బ్యాంకు భవనాలను బ్యాంకులో తాకట్టు పెట్టుకొని లోపలి వస్తువులు, విద్యార్థులు సర్టిఫికెట్లు అన్నింటిని కలిపి సీజ్ చేసి వేధించారన్నారు. ఆమెతో పాటు వెంకటేశ్వరరావు, శ్రీనివాసగుప్తా పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్ ఇది

నరసరావుపేట ఈస్ట్: పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అని సిపిఐ పల్నాడుజిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాదు మంగళవారం సాయంత్రం విమర్శించారు. కేంద్ర బడ్జెట్ సామాన్య ప్రజలకు వ్యతిరేకంగాను, ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని తెలిపారు. దేశంలో 60శాతం ప్రోత్సాహక ఉత్పాదకతలో నిరంతరం శ్రమిస్తున్న రైతును, వ్యవసాయ రంగాన్ని కేంద్రం చిన్నచూపు చూస్తున్నదన్నారు. వంట దిగుబడులకు, ఎరువులు, పురుగుమందులకు సరైన ప్రోత్సాహకాలను బడ్జెట్‌లో ప్రకటించలేదని తెలిపారు